18వ

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,11 మార్చి 2025 | 8 పేజీలు


## కలెక్టర్ చిత్రపటాన్ని గీసిన
# అంధ దివ్యాంగురాలు అంజు

**- బత్తుల కృషికి పలువురు ప్రశంసలు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నైపుణ్యము మరియు వృత్తి శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ వారి చేయూతతో జిల్లాలోని విద్యావంతులైన విభిన్న ప్రతిభా వంతులుఅనగా10వతరగతి,ఇంటర్ ఉత్తీర్ణులైన దివ్యాంగులకు ఉద్యోగ అవకాశములు కల్పించేందుకు జనవరి29న ఏలూరులోని వైటిసినందు జాబ్‌మేళా నిర్వహించారు. ఈసందర్భంలో కుమారి

- తరువాయి 2లో..

## సమస్యల పరిష్కారమే
# ధ్యేయంగా కృషి

**- ప్రజల అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలపరిష్కారంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి.విశ్వేశ్వరరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్‌లతో కలిసి అర్జీలు స్వీకరించారు.జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాశాఖాధికారులువారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పి-4సర్వే,ఎంఎస్ఎంవి సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలన్నారు. మూడవ శనివారం ఆయా కార్యాలయాల్లో స్వచ్ఛ-ఆంధ్ర , స్వచ్ఛ-దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు.

**- అందిన అర్జీలలో కొన్ని -** జంగారెడ్డిగూడెం మండల గురువాయి గూడంకు చెందిన వామిశెట్టి రమేష్ తమ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి క్రమబద్ధీకరించాలని కోరారు. ముసునూరు మండలం గోపవరంకు చెందిన కొయ్యూరి తిరుపతమ్మ అర్జీనిస్తూ తమ భూమిని ఆన్‌లైన్ చేసి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. ఏలూరు లంకపేటకు చెందిన అముజూరి సింహాచలం అర్జీనిస్తూ తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం ఘంటావారిగూడెం కు చెందిన కలపాల కృష్ణమూర్తి అర్జీనిస్తూ తమ తండ్రి ఇచ్చిన భూమిని తమ అన్నదమ్ముల ముగ్గురికి సమానంగా ఆన్ లైన్ చేయించి తహాశీల్దారు వారి ద్వారా పట్టాఇప్పించాలని కోరారు. లింగపాలెంకు చెందిన తగరం అన్నపూర్ణమ్మ అర్జీనిస్తూ తమ వ్యవసాయ బోరు బావి

- తరువాయి 2లో..



## ప్రజల అర్జీలను నాణ్యతతో
# పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గతనెలరోజులుగా పిజిఆర్ఎస్ తాత్కాలికంగా నిలుపుదల చేసినందున, ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అర్జీదారులు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని అర్జీలను సమర్పించడం జరిగినది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన సమస్యల అర్జీలను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కారం చేయాలని తహాశీల్దార్లను ఆదేశించారు. పిజీఆర్ఎస్‌కు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 367 అర్జీలు స్వీకరించడం

- తరువాయి 2లో..

## సాగునీటి ప్రాజెక్టులకు
# మహర్దశ

- 99 సాగునీటి పనులకు 37.63 కోట్లు మంజూరు
- 8 నెలల్లో పాలకొల్లు నియోజకవర్గంలో రైతులకు రూ 80 కోట్లు
- మంత్రి డా.నిమ్మల రామానాయుడు

- మిగతా 2 లో..







## అదుపు తప్పి తిరగబడిన
# ప్రైవేట్ ట్రావెల్ బస్సు ..

**- 12 మంది ప్రయాణికులకు గాయాలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఆశ్రం హాస్పిటల్ వద్ద సోమవారం ఉదయం ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపు తప్పి తిరగబడిన ఘటనలో 12 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి.వెంటనే స్పందించిన ఏలూరు రోడ్ సేఫ్టీ మొబైల్ సిబ్బంది, ఏలూరు రూరల్ ఎస్సై దుర్గ ప్రసాద్, ఏలూరు వన్ టౌన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వెంటనే ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందించారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ సంఘటనా స్థలానికి

- తరువాయి 2లో..

# ఒకే రోజు లక్షలాది మంది మహిళలకు రుణాలు



**- రాష్ట్ర వ్యాప్తంగా 2.43 లక్షల మందికి రూ.3,532 కోట్లు పంపిణీ**

**- ఏలూరు జిల్లాలో రూ. 131.82 కోట్లు రుణాలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా ఆంధ్రప్రదేశ్ లోని లక్షలాధి మందికి ఒకేరోజు కోట్లాది రూపాయల రుణాలు ఇప్పించి మహిళల జీవనోపాధికి సాధికారతకు గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రభాబునాయుడు బాటలు వేశారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల

- తరువాయి 2లో..

# సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ

**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గానికి 99 పనులకు రూ 37.63 కోట్లు మంజూరయ్యాయని టెండర్ల ప్రక్రియ పూర్తవగానే పనులు మొదలు పెడతామని,8నెలల్లో పాలకొల్లు రైతాంగం పనులకు రూ.80 కోట్లు మంజూరు అయ్యాయని రైతన్నలకు మంచి రోజులు రాబోతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం మంత్రి కార్యాలయంలో సాగునీటి పథకాలుపై పాత్రికేయుల సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు,రైతాంగానికి అవసరమైన పనులకు మంచి రోజులు రాబోతున్నాయని మంత్రి తెలిపారు.

ఇప్పటికే నియోజకవర్గం అంతటా పంట కాలువలు, మురుగు కాలువలు, గోదావరి ఏటిగట్టులపై పలుపనులు జరుగుతు న్నాయన్నారు. మరి కొన్నింటికి టెండర్లు పిలవబోతున్నామని,ప్రక్రియ పూర్తవగానే పనులు మొదలు పెడతామన్నారు. పట్టణంలో దమయపర్తి డ్రైన్ వలన వర్షం వస్తే పది వార్డులు ముప్పున బారిన పడుతున్నాయని,గత ప్రభుత్వంలో రూ 7.50 కోట్లు నిధులు ఉన్నను కేవలం 1 కోటి రూపాయలు మాత్రమే పనులు జరిగాయని,మిగిలిన నిధులు కాలపరిమితి అయి వృధా చేసారని అన్నారు.పూర్తి స్థాయిలో పనులు చేపట్టుటకు రూ.14.03 కోట్ల రూపాయలు మంజూరు చేసామని టెండర్ల పక్రియ పూర్తవుగానే పనులు మొదలుపెట్టి పాలకొల్లు పట్టణంలో పదివార్డులు ప్రజలకు ముంపున భారీ పడకుండా చూస్తామని మంత్రి రామానాయుడు అన్నారు. పాత్రికేయుల సమావేశంలో నాయకులు గండేటి వెంకటేశ్వరరావు,పెచ్చెట్టి బాబు,కోడి విజయభాస్కర్ ఉన్నమట్ల ప్రేమకుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఆరమిల్లి రామశ్రీనివాసు, టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలిచే వారికి కొంగుబంగారం పెద్దింట్లమ్మవారు





**- తెలంగాణ తరహాలో బోనాల మొక్కులు**

**కైకలూరు,మేజర్‌న్యూస్:** భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినారు. దేశ విదేశాల నుంచి వచ్చే పక్షుల సందడితో కనువిందు చూడముచ్చటగా ఉండే ప్రాంతం కొల్లేటిలో ప్రయాణమే ఓ అద్భుతమైన అనుభవం అని చెప్పవచ్చు. దేశంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ పెద్దింట్లమ్మ దేవాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామం కొల్లేరు నీటి మధ్యలో దీపకల్పం పద్మాసన భంగిమలో ఆసీనులైన పెద్దింట్లమ్మ వేంగి రాజుల కాలంలో నిర్మించిన పురాతన దేవాలయంలో అనేక విశేషాలు ఉన్నాయి. అమ్మకు ప్రతి ఏటా జాతర (తీర్థం) నిర్వహిస్తారు. ఆ సమయంలో కొల్లేటికోట పెద్ద జనాఅరణ్యం గా మారుతుంది. జాతరలో ప్రధాన ఘట్టమైన జలదుర్గ గోకర్ణేశ్వర స్వామి కళ్యాణం రోజున ప్రభల ఊరేగింపు జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని మాదిరిగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. స్థానిక మత్స్యకారులు విలవేల్పు కొల్లేరు పరిసరాల ప్రాంతపు కార్మికులు కర్షకులు కష్టాన్ని మరచి అది కొత్సాహంతో జాతర మహోత్సవంలో పాల్గొని ఆనందాన్ని పంచుకుంటారు. పాల్గుణ శుద్ధ ద్వాదశి రోజున పెద్దింట్లమ్మ సమేత జలదుర్గ కు కొల్లేటికోట సమీపాన ఉన్న గోకర్ణేశ్వర స్వామి వారికి కళ్యాణం రాత్రి 12 గంటలకు రంగ రంగ వైభవోపేతంగా జరుగుతున్నదని ఈవో కూచిపూడి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం కల్యాణ మహోత్సవాన్ని పందిరిపల్లె గూడెం నుండి కొల్లేటికోట దేవాలయం వరకు ప్రభ ఊరేగింపు సందర్భంగా ప్రభకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, శాసనమండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ (ఎమ్మెల్సీ) మరియు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు మాట్లాడుతూ మా ఇలవేల్పు కొల్లేటికోట గ్రామంలో కొలువైన శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి చల్లని దీవెనలతో కొల్లేరు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా పరిష్కారం అవ్వాలని ఆ తల్లి చల్లని చూపు యావత్ మంది ప్రజలపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా ఆ తల్లిని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వీరమల్లు నరసింహారావు, భలే యేసు రాజు, కొల్లి బాబి, సైజు సత్యనారాయణ, ఘంటసాల వెంకటలక్ష్మి, ముంగర మల్లికార్జున, ఆముదాలపల్లి వీరబ్రహ్మం, సైదులు కామేష్, జయ మంగళ సుబ్బరాజు, సైదు సాయి, ఎమ్మెస్ రాజు, సైదు నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు భక్తులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి

జరిగినదని కలెక్టర్ తెలిపారు.

- వాటిలో కొన్ని ఫిర్యాదులు -భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం నుండి ఆలామంద్ర ఏసుమణి మేము భార్యా భర్తల ఇద్దరము దివ్యాంగులము మాకు ఇద్దరు ఆడపిల్లలు నాకు గొంతులో కణితి ఉంది డాక్టర్లు ఆపరేషన్ చేయాలని అన్నారు మా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఎన్టీఆర్ వైద్య కార్డును మంజూరు చేయాలని కోరారు. ఆకీవీడు అమృత రావు కాలనీ స్మశాన వాటిక ఆక్రమణకు గురి అయినది చర్యలు తీసుకోవాలని శాల భాస్కరరావు ఫిర్యాదు చేశారు. భీమవరం మండలం తుందూరు గ్రామం నుండి ఆకుల వెంకటేశ్వర్లు, తన కుమార్తె కస్తూరి కృష్ణవేణి గొల్లవానితిప్ప తనను మోసం చేసి వేలిముద్రలు తీసుకుని ఆస్తి తన పేరున రాయించుకుని వృద్ధాప్యంలో ఉన్న తను చూడటం లేదని ఫిర్యాదు చేశారు. తణుకు మండలం వేల్పూరు గ్రామం కొట్టి శ్రీనివాసరావు 59 సంవత్సరాలు మూగవాడును ఒంటరిగా జీవించుచున్నాను నా తల్లి వారసత్వం నుండి వచ్చిన చిన్న ఇల్లు తప్ప ఏ ఆధారము లేదు నాకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ నిలిపివేశారు. పరిశీలించి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. యలమంచిలి మండలం ఏనుగువాని లంక పంచాయితీ పోలవరం గ్రామం నుండి ఇంజమూరి పుల్లయ్య నాగమణి దంపతులు పంచాయితీ గుమస్తా సుబ్బారావు పాస్ పుస్తకములు వచ్చాయి సంతకాలు పెట్టాలని నిరసరాసులమైన మమ్ములను మోసము చేసి వేలిముద్రలు తీసుకుని అక్రమముగా మాకు చెందిన భూమిని మా ఇంటి పక్కన ఉంటున్న వంపన వెంకట సుబ్బరాజుకు మా భూమి 54 సెంట్లు రాసి ఇచ్చినారు, మా భూమి మాకు ఇప్పించి చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, వయోవృద్ధుల ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి తిరగబడిన

## కలెక్టర్ చిత్రపటాన్ని గీసిన అంధ దివ్యాంగురాలు అంజు

మొదటిపేజి తరువాయి

బత్తుల అంజు, అంధ దివ్యాంగురాలు సదరు జాబ్ మేళాలో ఉద్యోగం పొందడం జరిగింది.అందుకు ప్రత్యేక కృతజ్ఞతగా జిల్లా కలక్టర్ కె.వెట్రిసెల్వి వారు జిల్లా కలక్టర్‌గా జిల్లాకు వచ్చినప్పటి నుండి దివ్యాంగుల పట్ల చూపించే ఆదర అభిమానములను పురస్కరించుకుని,జిల్లా కలక్టర్ గారి జీవిత చరిత్రను పుస్తకీకరించి జిల్లా కలెక్టర్‌చే సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా కలక్టర్ చిత్ర పటాన్ని పెన్సిల్ ద్వారా గీయబడిన చిత్రమును కలెక్టర్ వెట్రిసె ల్వికి అందజేశారు. చిత్ర పటాన్ని చూసిన కలెక్టర్ వెట్రిసెల్వి ఎంతో ముచ్చటపడి అంధ దివ్యాంగు రాలు అయిఉండి, ఆమెలోని నైపుణం ,కృషికి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు ఆ చిత్రపటానికి చూసిన పలువురు కూడా అంజును ప్రత్యేకంగా అభినందించారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి

మొదటిపేజి తరువాయి

పూర్తిగా పోయి ఉపయోగం లేనందున ఎస్సీ కార్పోరేషన్ ద్వారా బోరుబావి మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం కు చెందిన తగరం దాసు అర్జీనిస్తూ తాము నివశిస్తున్న నివేశన స్థలంకు సంబంధించి రెవిన్యూ రికార్డులో ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ ట్రావెల్ బస్సు ..** చేరుకుని, ప్రమాదానికి గల కారణా లను గురించి అధికారులనుఅడిగితెలుసు కున్నారు.రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు,ఆదేశాలు జారీచేశారు. జిల్లా ఎస్పీఇచ్చిన ప్రధాన ఆదేశాలు - రహదారులపై వాహనాలను నిలిపివేయకుండా గస్తీలు నిర్వహించడం.అన్ని ప్రాంతాలలో సరైన లైటింగ్ ఏర్పాటు చేయించడం. రోడ్ ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి నేషనల్ హైవే అథారిటీతో చర్చించడం. ప్రయాణికుల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవడము. రహదారిపై ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీతో పాటుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, డిటిసి షేక్ కరీం, నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్, డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ బ్యూరో కానిస్టేబుల్ మధు ఇతర డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. **- మంత్రి పార్థసా రథి దిగ్భ్రాంతి -** ఆశ్రమం ఆస్పత్రి సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా - పలువురికి గాయాలు, ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు. ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థ సారధి.జిల్లాఎస్పీ,ఇతర అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకొని మంత్రి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చారు.

## ఒకే రోజు లక్షలాది మంది మహిళలకు రుణాలు

మొదటిపేజి తరువాయి

శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ లింకేజి కింద రూ.1.43 లక్షల మంది మహిళలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు మొత్తం రూ.1876 కోట్లు రుణాలు అందించారన్నారు. స్త్రీ నిధి కింద మరో లక్ష మంది మహిళలకు రూ.లక్ష రూపాయల చొప్పున వెయ్యి కోట్ల రూపాయలు అందించారన్నారు. పిఎం విశ్వకర్మ కింద వెయ్యి మందికి చేతివృత్తుల కోసం లక్ష రూపాయల చొప్పున 10 కోట్ల రూపాయలు అందించారన్నారు. చేయూత కింద 7,471 పట్టణ మహిళలకు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు మొత్తం రూ.645.52 కోట్లుఅందించారన్నారు.ఏలూరు జిల్లాలో రూ.131.82 కోట్ల రుణాలను అందించడం జరిగిందన్నారు. బ్యాంక్ లింకేజి కింద మహిళా సంఘాలకు రూ.106.12 కోట్లు, పిఎంఎజెఎవై పథకం కింద రూ.1.53 కోట్లు, పిఎంఎఫ్ఎంఎప్-పిఎంఇజిపి కింద రూ. 1.49 కోట్లు, మెప్మా ఆధ్వర్యంలో 181 మహిళా సంఘాలకు రూ.17.43 కోట్లు, మెప్మా ఆధ్వర్యంలో నూతనంగావ్యాపారం ప్రారంభించుకున్న 350 మంది మహిళలకు రూ. 5.25 కోట్లు అందజేశారన్నారు. మహిళలకు ప్రత్యేకించి బి.సి. కార్పోరేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్ నందు ఉచిత శిక్షణతోపాటు జీవనోపాధికొరకు 4589 మంది మహిళలకు రూ.11.47 కోట్ల విలువైన కుట్టుమిషన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒకేరోజు మహిళా సంక్షేమానికి లక్షలాది మహిళలకు రుణాలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

## శ్రీ జగదాంబ అమ్మవారి తిరణాలల్లో జబర్దస్త్ ఆర్టిస్టుల,జూనియర్ పవన్ సందడి





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి 68వ వార్షికోత్సవ ఉత్సవాలలో జబర్దస్త్ ఆర్టిస్టులు హైపర్ ఆది, రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నరేష్, పైమా లతోపాటు జూనియర్ పవన్ కళ్యాణ్ తమ నటనతో భక్తులను ప్రేక్షకులను అలరించి సందడి చేశారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలలో ఆదివారం జనసేన సీనియర్ నాయకులు కరాటం రాంబాబు, కరాటం సాయి, గడ్డమణుగు రవికుమార్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు. అమ్మవారి తిరునాళ్లకు విచ్చేసి అమ్మవారిని దర్శించిన పెద్దలకు ఉత్సవాల స్టేజ్ పైన ఘన సన్మానం చేశారు. అలాగే ప్రజల శాంతిభద్రతల విషయంలోనూ ఉత్సవాల సజావుగా జరిగేందుకు కృషిచేసిన పోలవరం నియోజకవర్గ పోలీస్ అధికారులకు ఘన సన్మానం చేశారు. దీనిలో భాగంగా పోలవరం డిఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులందరినీ పేరుపేరునా ఆహ్వానించి శాలువతో సత్కరించి శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గడిచిన ఎన్నికలలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు తోడుగా ఉండి గెలుపుకు కృషి చేసిన జీలుగుమిల్లి గ్రామానికి చెందిన జూనియర్ పవన్ కళ్యాణ్‌ను పెద్దలందరూ ఘనంగా సన్మానించారు. తన గ్రామంలో ఇంతటి సత్కారం పొందిన జూనియర్ పవన్ కళ్యాణ్ పెద్దల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సవాలకు వచ్చిన ప్రేక్షకులు జబర్దస్త్ ఆర్టిస్టు ల స్కిట్లతో ఆహా అంటూ జూనియర్ పవన్ కళ్యాణ్‌ను చూసి ఆనందంతో పరవశించిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఉత్సవాలను ప్రశాంతంగా తిలకిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులు





**చింతలపూడి, మేజర్ న్యూస్ :** కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.థామస్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని , బాలిక విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్. మారుమూడి .థామస్ అన్నారు.కామవరపుకోట మండలం తడికలపూడిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో థామస్ అతిధిగా యువతకు క్రికెట్ కిట్లు బహుకరించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి నాయకులు కేఎస్ఎస్ బాబురావు,మద్దారత్నం, ఐటిడిపి బోడా.అనీష్, సామాజిక వేత్త వాసుదేవన్ యువ కెంటాలు కే.రాజు,బి.సాగర్,రాజేష్,నాగేంద్ర,రమేష్‌లు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గ బాలికల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి కృషి




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రముఖ న్యాయవాది, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు నివాసంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే 128వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు జాతీయ బిసి సంక్షేమ సంఘం నర్సాపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గా వాకా వరలక్ష్మి ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే అగ్రవర్ణ ఆధిపత్య కట్టుబాట్లు ను దిక్కరించి అట్టడుగు వర్గం బాలికలను విద్యావంతులుగా చెయ్యటంలో విశేషమైన కృషి చేశారన్నారు. అప్పటినుండి మహిళలు విద్యారంగంలో ప్రవేశించారని,సావిత్రిబాయి పూలే నాదర్శంగా తీసుకుని అన్ని రంగాలలోనూ మహిళలు ముందుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రచారకమిటి చైర్మన్,రేవు శ్రీనివాస్ ఆముదలపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటాచార్యులు, సందక రామకృష్ణ, కోప్పాడ సత్యనారాయణ, కట్టుంగా నరేష్,సంఘాని వెంకటేశ్వరరావు,పట్నాల రమేష్, దేశంశెట్టి సత్యనారాయణ, వరద రామలింగేశ్వరరావు, రాజులపూడి సుధీర్, మీసాల రాము, మోకా శంకర్, కోలా కనకరాజు, పాలవలస వెంకటేశ్వరావు. వాకలపూడి అప్పారావు, కొమ్ము వెంకట్రావు, వివిధ కులసంఘాలు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలి : మంత్రి అనగానికి వినతి



**కలిదిండి,మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలి అంటూ సోమవరం అమరావతి సచివాలయ ఛాంబర్‌లో రెవెన్యూ మంత్రి అయినటువంటి అనగాని సత్యప్రసాద్ ని కలసి దేవాలయాలలో పనిచేస్తున్నటువంటి నాయి బ్రాహ్మణులకు సంబంధించి నటువం టీ ఈనామ్ సర్వీసెస్ మాన్యాల భూములకు సంబంధించి , సమస్యల్ని పరిష్కరించాలని రెవిన్యూ శాఖ మంత్రిని కోరి వినతి పత్రం అందజేసినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నట వంటి డైరెక్టర్లు లంకా రత్నారావు, మద్దిరాల గంగాధర్, నిడమానూరు రమేష్, యానా పోయేసు, సూరవరపు నాగరాజు, మున్నంగి శివ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి అందించిన వైయన్ కళాశాల



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** నరసాపురం పట్టణంలోని వైయన్ కళాశాల ఆర్థిక సహకారంతో మొగల్తూరు మండలం ముత్యాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకుని ముందుకు సాగాలన్నారు. ఒత్తి డికి గురికాకుండా, పరీక్షల పైనే దృష్టి సారించాలని ప్రిన్సిపాల్ అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న165 మంది విద్యార్థులకు ఈ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెనుమత్స రామరాజు,ఆర్ వి సుబ్బారావు, గవర్నింగ్ బాడీ మెంబర్ అండ్ అకాడమిక్ అడ్వైజర్ బి యన్ యస్ వి ప్రసాద్, కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ కోఆర్డినేటర్తో పాటు నాగిడి రాంబాబు, దొంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

**: ఆర్డీవో దాసిరాజు**



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్డిఒ దాసి రాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని 82 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అన్నారు. వైయస్ పాలెం మాజీ సర్పంచ్ కోనప రెడ్డి రంగారావు తన భూమి 9 ఏళ్ళుగా రెవిన్యూ రికార్డులలో నమోదు కాలేదని వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్‌లోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**– వైసిపి జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు బుడితి సుమన్**



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి మోసపూరితమైన పారిపాలన సాగిస్తుందని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు బుడితి సుమన్ అన్నారు. సోమవారం నరసాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.బూటకపు హామీలు, తప్పుడు ప్రచారాలుతో ప్రజలను మభ్య పెట్టి అధికారం చేపట్టిన కూటమి నేతలు, తాము చేసింది దుష్ప్రచారమే అని కూటమి నేతలే స్వయంగా శాసనసభలో అంగీకరించే పరిస్థితి ఏర్పడిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.అందులో భాగంగానే గత వైసిపి ప్రభుత్వం చేసిన అప్పు 3,39,580 కోట్లు అని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా వెల్లడించారని తెలియజేశారు.గత ఎన్నికల ముందు కూటమి నేతలు గత ప్రభుత్వం14 లక్షల కోట్లు అప్పు చేసింది అని దుష్ప్రచారం చేశారని గుర్తుచేశారు.అబద్ధపు హామీలతో రాష్ట్రంలో యువతను, విద్యార్థులను, మహిళలను అత్యంత దారుణంగా మోసం చేశారని తెలిపారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా వారి భవిష్యత్తుతో చెలగాటాలు ఆడుతున్నారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క నిరుద్యోగికి రూపాయి ఇవ్వలేదుఅన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న "యువత పోరు" నిరసన కార్యక్రమంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగుల భారీ సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు పంపాలని ఈ సందర్భంగా సుమన్ పిలుపునిచ్చారు.

# ఏజెన్సీ భూ సమస్యలు పరిష్కరించాలి - పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి





### - ఆర్డిఓ ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.రామకృష్ణ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి ఏ.రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన సాగు చేస్తున్న ఎల్టీఆర్ భూములపై రెవెన్యూ అధికారులు చట్టానికి విరుద్ధంగా పోలీస్ ప్రొటక్షన్ ఆర్డర్లతో గిరిజనులను వేధిస్తున్నారన్నారు. బుట్టాయి గూడెం మండలం మర్లగూడెం, ఇనుమూరు,జైనవారి గూడెం జీలుగుమిల్లి మండలం సిరివారి గూడెం గ్రామాల్లోని సుమారు 150 ఎకరాలుపైగా ఎల్టీఆర్ భూములను గిరిజనులు గత 25 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవిస్తున్నారని ఈభూములపై బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి తహసిల్దార్ల గిరిజనేతరులతో కుమ్మక్కై గిరిజనులు వేసిన పంటలను దౌర్జన్యంగా దున్నివేశారన్నారు. ఒక్క గిరినేతర భూస్వామిపైన కేసు నమోదు చేయలేదని గిరిజనులు మీద తప్పుడుకేసులు నమోదుచేసి వేధిస్తున్నారన్నారు.స్థానిక ఎంఎల్ఏ చిర్రిబాలరాజు గిరిజనేతర భూస్వాముల కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. రాష్ట్రకమిటీ సభ్యురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ బుట్టాయిగూడెంలోని ఇళ్లస్థలాలకి సర్వేచేసి ప్రభుత్వ భూమి గిరిజనులకు అప్పచెప్పమని అధికారులను ఆదేశించినప్పటికీ కనీసం ఇప్పటివరకు బుట్టాయిగూడెం తాహసిల్దార్ కనీసం అటువైపు చూడటం లేదన్నారు. జీలుగుమిల్లి,బుట్టాయిగూడెం మండలాల్లోని గిరిజనులకు చెందిన రికార్డు వెరిఫికేషన్ చేయకుండా ఏకపక్షంగా రెవెన్యూ అధికారులు ప్రోటక్షన్ ఆర్డర్లు ఇచ్చి గిరిజనులను వేధిస్తున్నారని వాటి ఆధారంగా పోలీసువారు భూముల్లోకి వచ్చి తప్పుడుకేసులు నమోదుచేసి గిరిజనుల్ని భయభ్రాంతులను గురిచేస్తు న్నారు వీటిని తక్షణమే ఆపకపోతే మాత్రం పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు తెల్లం దుర్గారావు,ఏం. జీవరత్నం మండలాల నాయకులు పోలోజు నాగేశ్వరరావు, జి.సూర్యకిరణ్, అందుగుల ప్రభాకర్,చుంద్రు బుల్లెమ్మ, కన్నమ్మ గిరిజనజ్యోతి నాయకులు నాగేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. తొలుత ఎమ్మార్వో తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు అనంతరం ఆర్డిఓ రమణ కు వినతిపత్రం అందించారు. సమస్యలను వివరించారు కాగా నెలరోజుల్లో రెవెన్యూ అధికారులతో ఈసమస్యలపై సంయుక్తసమావేసం నిర్వహి స్తామని ఉభయల రికార్డులు పరిశీలన చేస్తామని, బుట్టాయిగూడెం ఇళ్లస్థలాల్లో సరిహద్దులు నిర్ణయిస్తామని, పోలీసుల జోక్యం నివారించేలా చర్యలు తీసుకుంటామని ప్రొటెక్షన్ ఆర్డర్లపై కూడా తగు నిర్ణయం తీసుకుంటామని గిరిజనులకు తగున్యాయం చేస్తామని ఆర్‌డిఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మహిళ సాధికారతతోనే సమాజ అభివృద్ధి



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పాలకొల్లు రూరల్ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు, మహిళా సాధికారితతోనే సమాజాభివృద్ధి సాధ్యమని తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ అన్నారు, సమాజంలో స్త్రీలు గౌరవం పెంచుకోవాలని ఇటీవల సోషల్ మీడియా ప్రభావంతో యువత గాడి తప్పుతోందని వాటిని పక్కనపెట్టి జీవిత లక్ష్యం కోసం ఉన్నతంగా ఆలోచించి ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు.

ఈవోపిఆర్డి టి. మూర్తి బాబు మాట్లాడుతూ మహిళలు రిజర్వేషన్లను ఉపయోగించి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, సమాజంలో స్త్రీ పాత్ర చాలా విలువైనదని,ఆయన మంచి గేయాలతో అమ్మ ప్రాధాన్యతపై ఆలపించారు, పంచాయతీ పరిధిలో అన్ని శాఖలలో పనిచేస్తున్న స్త్రీ మూర్తులను సాలువ కప్పి తాసిల్దార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏడి,మాజీ సర్పంచ్ దొడ్డ శ్రీనివాసరావు,టిడిపి సీనియర్ నాయకులు పాముల రజిని కుమార్, జక్కంపూడి రాంబాబు, సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి



**పాలకోడేరు మేజర్ న్యూస్ :** మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి అని మండల తహసీల్దార్ ఎన్ బి విజయలక్ష్మి అన్నారు సోమవారంనాడు పాలకోడేరు పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ ఇంజేటి మరియమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా తహసీల్దార్ ఎన్ బి విజయలక్ష్మి ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు జెసత్య సుధామ సర్పంచ్ మరియమ్మ కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తహసీల్దార్ ఎన్‌బి విజయలక్ష్మి మాట్లాడుతూ మన భారతదేశంలో మహిళలకు ఉన్న గౌరవం ప్రపంచంలో ఏ దేశంలో లేదని అన్నారు సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని స్త్రీ లేకపోతే సృష్టే లేదు అన్నారు దశాబ్ద కాలం మహిళలు సాధించినవిజయాలు హక్కులు సమానత్వం సాధికారత లక్ష్యంగా అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని జరుపుకుం టున్నాం అన్నారు మహిళా కమిషన్ సభ్యురాలు జె సత్య సుధామ మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని కుటుంబంలో ఒక మహిళా విధ్యావంతురాలు ఐతే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు సర్పంచ్ మరియమ్మ మాట్లాడుతుమహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విచ్చేసిన తోటి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఎన్ బి విజయలక్ష్మి మహిళా కమిషన్ సభ్యురాలు జె సత్య సుధామతో పాటు తోటి మహిళలకు శాలువాతో సత్కరించి బొకేలు అందచేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బంగారుగోపీ సర్పంచ్ భర్త ఇంజేటి లక్ష్మీపతి బిసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ బి గీతా వెంకటలక్ష్మి సచివాలయం సిబ్బంది డీ మరియమ్మ వై లలితా పి సుష్మా శ్రీదేవి డి సుమ తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్లకు అందుబాటులో ధరణి మోటార్స్ సర్వీస్ సెంటర్లు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కస్టమర్లకు అందుబాటులో సేవలు అందించేందుకు ప్రతి 20 కిలోమీటర్లకు సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని ధరణి మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్లు తిరుపతిరావు ,రాజారావు స్పష్టం చేశారు. ఏలూరు నగరంలో సోమవారం మినీ బైపాస్‌లోని పోస్టల్ కాలనీలో ధరణి మోటార్స్ షోరూమ్ ను పి యాగ్ జియో రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ తిరుపతిరావు రాజారావు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ధరణి మోటార్స్ షోరూమ్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భీమవరం,తాడేపల్లిగూడె ఏలూరు ,చింతలపూడి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్వీస్ అందుబాటులో ఉండే విధంగా ప్రతి 20 కిలోమీటర్లకు సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా షో రూమ్‌లో అతి తక్కువ ధరలకే వాహనాలు అందుబాటులో ఉన్నా యన్నారు. కానీ ప్రతి ఒక్కరు ధరణి మోటార్స్ సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకొని సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

# 600 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం నందమూరు ,ఆరుళ్ళ గ్రామాలలో సోమవారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు,లేగాదుడలకు బ్రూసెల్లోసిస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సకాలంలో నట్టాల నివారణ మందు,వ్యాధి నిరోధక టీకాలు పశువులకు సకాలంలో వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 600 పశువులకు ఉచితముగా టీకాలు వేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ వి.సునీల్ కుమార్, పశు వైద్య సిబ్బంది కే.వి. సత్యనారాయణ, పి.సువర్ణరాజు, వెంకటేష్, ప్రకాష్, పోసిబాబు, మహేష్ పాల్గొన్నారు.

### భారీగా జనసేన ఆవిర్భావ దినోత్సవానికి పయనం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రెస్ క్లబ్ భవనం నందు జనసేన నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 14వ తేదీ జరగనున్న తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవానికి 2 వేలు మంది తరలి వెళు న్నామని,జనసేన జిల్లా కార్యదర్శి బోణం చినబాబు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలమంచిలి, పోడూరు, పాలకొల్లు మండలం పట్టణం లో గల జనసేన అభిమానులు కార్యకర్తలకు 10 బస్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు, పట్టణ అధ్యక్షుడు సిడగం సురేంద్ర మాట్లాడుతూ బన్నీ వాసు, బోణం చినబాబు, ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి 30 మందికి తక్కువ కాకుండా జన సైనికులు వీర మహిళలు 12వ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు, ఈ కార్యక్రమంలో తులా రామలింగేశ్వరరావు, వీర మహిళ, రియా, పద్మజ, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పితాని వెంకట్, విన్నకోట గోపి, కొడవటి వర బాబు, కొమ్ముల దినేష్ పినిశెట్టి శ్రీను సుంకర గణేష్ వద్దని మహేంద్ర సురేష్ కుమార్, మం డల రజిని, తదితరులు పాల్గొన్నారు.

# విజేత డిపాజిట్ దారులకు తీపి కబురు

**- త్వరలో కోర్టు ద్వారా డిపాజిట్లు తిరిగి చెల్లింపు**



**అనకాపల్లి /ఏలూరు,మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా డిపాజిట్ సొమ్ము కోసం ఎదురుచూస్తున్న విజేత ఆగ్రో ఫామ్స్ డిపాజిట్ దారులకు త్వరలోనే డబ్బులు లిక్విడేటర్ ద్వారా చెల్లిస్తామని హైకోర్టు జడ్జి ఆనందరావు తెలిపారని విజేత డిపాజిట్ దారుల సంక్షేమసంఘం అధ్యక్షులు నారాయణరావు,సెక్రటరీ సత్యనారాయణ తెలిపారు. సోమవారం అనకాపల్లి లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ విజేతసంస్థ ను నమ్మి చాలామంది పెట్టుబడి పెట్టారని..2002 సంవత్సరం నుండి డిపాజిట్ దారులకు మెచ్యూరిటీ ఇవ్వకుండా సంస్థ మోసం చేసిందని తెలిపారు.

డిపాజిట్ దారులకు వెంటనే డబ్బులు చెల్లించాలని 2002 నుండి 2005 మధ్యలో ధర్నాలు రాస్తారోకోలు సమ్మెలు నిరాహారదీక్షలు చేపట్టామని చెప్పారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా డిపాజిట్ దారుల ప్రోత్సాహంతో పట్టువదలని విక్రమార్కుడి లాగ డిపోజిట్ డబ్బులు కోసం పోరాడామన్నారు. అన్నీ ఫలించి ఇన్నాళ్లకు హైకోర్టు నుండి అనుకూలంగా తీర్పు వచ్చింది అని చెప్పారు.

ఈ సమస్యను వెంటనే పరిష్కరించమని లిక్విడేటర్ నియమించారని తెలిపారు. డిపాజిట్ దారులు వెంటనే వారి దగ్గర వున్న బాండ్స్,రిసీప్ట్స్, పాసబుక్ లు జిరాక్స్ తీసి 20రూపాయల స్టాంప్ పేపర్ మీద నోటరీ చేయించి 10 రోజుల్లోగా అనకాపల్లి విజేత డిపాజిట్ సంక్షేమ సంఘం కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. ఎవరు అయితే జిరాక్స్ లు అందచేస్తారో వారికి మాత్రమే డబ్బులు నెఫ్ట్ ద్వారా చెల్లిస్తారని చెప్పారు. విజేత డిపాజిట్ దారులకు ఏమైనా వివరాలు కావాలంటే 6301566542 నెంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని వివరించారు.

## స్టార్ రేటింగ్‌లో భోగోలు ఐసీయం పాఠశాలకు ప్రథమ స్థానం



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పాఠశాలల స్టార్ రేటింగ్ విధానంలో 4 స్టార్ రేటింగ్‌తో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన లింగపాలెం మండలం,భోగోలు గ్రామంలోని ఐసీయం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల. ఇందుకు ఎంతో శ్రమ పడిన ప్రధానో పాధ్యాయులు అబ్బూరి విక్టర్ బోస్‌కి,సహోపాధ్యాయిని జి.కేథరీన్ ని ఐసీయం పాఠశాలల కరస్పాండెంట్ రోజీ జాన్ యాజమాన్యం తరపున అభినందనలు తెలియ చేశారు. ఈ పాఠశాల భోగోలు గ్రామంలో 1930 దశకం లో ఏలూరు ప్రధాన కార్యాలయంగా గల ఇండియా క్రిస్టియన్ మిషన్ ( ఐసీయం) సంఘం వారిచే ప్రారంభించబడింది. 1947 లో స్వాతంత్ర్యం వచ్చాక 1948 లో ప్రభుత్వ గుర్తింపు, ఎయిడ్ పొందింది. ఐసీయం సంఘ దయోసిసన్ సెక్రటరీ అడ్వకేట్ ఎన్. వై.వి.ప్రసాద్, ట్రెజరర్ రెవ.డా. తొమ్మండ్రు యేసురత్నం, డా.ఎన్. చర్చిల్ డేనియల్, కేనన్ ఏ.ఆర్. లారెన్స్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకం పొందిన స్వామినాయుడు

**- అభినందించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** 35వ జాతీయ సౌత్ జోన్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఏలూరులోని ప్రభుత్వ క్రీడా ప్రాధికార సంస్థ విశ్వనాధ్ భర్తియా స్విమ్మింగ్ పూల్‌కి చెందిన బలగ స్వామి నాయుడు 50 మీటర్ల బటర్ ఫ్లై విభాగంలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకంను కైవసం చేసు కోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న బలగ స్వామినాయుడును కలెక్టర్ అభినందిస్తూ జాతీయ,అంతర్జాతీయ స్విమ్మింగ్ కాంపిటీషన్‌లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. స్విమ్మింగ్ కాంపిటేషన్ కు అవసరం అయిన స్విమ్మింగ్ రేసింగ్ సూట్ ను, రేసింగ్ గాగుల్స్ ను, రేసింగ్ కాప్ ను స్వామినాయుడుకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అందజేసి అభినందించారు. స్వామినాయుడుకు స్విమ్మింగ్ లో శిక్షణ అందిస్తున్న శిక్షకుడు గణేష్ ను కూడా కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యం

**జెడ్పీ చైర్ పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ట్రైకార్ చైర్మన్ బొరగం**



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యా, వైద్యమే కాకుండా అన్ని రంగాల్లో గిరిజన ప్రగతికి ప్రాధాన్యతనివ్వాలని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సోమవారం స్థానిక జెడ్పి చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ను రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు జడ్పీ చైర్ పర్సన్ వారిని పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలని కోరారు. దీనిపై జడ్పీ చైర్ పర్సన్ స్పందిస్తూ పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ గోడ పత్రిక ఆవిష్కరణ




భీమవరం,మేజర్ న్యూస్ : పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 నిర్వహించడానికి నోడల్ కాలేజీ గా డి.ఎన్.ఆర్. కళాశాలను కేంద్ర యువజన వ్యవహారాలు ,క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఎన్నిక చేసినదని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి తెలియచేసారు. దీనికీ సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమములో డి.ఎన్.ఆర్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎస్. అనిల్ దేవ్ , కె.సోమయ్య, ఈ భరత్ రాజు, పి.డి.ఆర్ సతీష్ పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల నుండి యూత్ పార్లమెంట్ కార్యక్రమములో పాల్గొనవలసిన వారు 18 నుండి 25 సంవత్సరాలు పూర్తి అయిన వారు పాల్గొనవచ్చని ముందుగా ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా %ఎఎఎష్టుతీఖ్.న్రశీఙ.ఱఅ% పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకొని, ఈ రెండు జిల్లాల వాళ్ళు మై భారత్ పోర్టల్‌లో పశ్చిమ గోదావరి జిల్లాగా ఎంచుకోవలసినదిగా కోరారు. రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా %ఙష్ట్రaఎశీవం ఎఱఅఎం దీష్టుతీఖ్ ఎముల్శీ ఎశీఙ% అనే అంశం పై ఒక నిమిషం నిడివి కలిగిన వీడియోను వికసిత్ భారత్ లింక్‌లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. నమోదు చేయించుకున్న వారిలో 150 మందిని స్క్రీనింగ్ చేసి వారికి డి.ఎన్.ఆర్ కళాశాలలో పోటీలు నిర్వహించి 10 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి పంపుతారు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు నమోదుకు చివరి తేదీ మార్చి నెల 16వ తేదీ, సమయం రాత్రి 11:59 నిముషాల వరకు ఉంటు ంది.నమోదు ప్రక్రియలో సహాయం కొరకు 8179179899, 9441388058 సాయంత్రం 4:30 వరకు సంప్రదించాలని తెలిపారు.

## అగ్ని బాధిత కుటుంబానికి సోషల్ సర్వీస్ సెంటర్ ఆపన్న హస్తం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక తాళ్ల గూడెం గ్రామం ఏలూరు మండలంలో నివాసం ఉంటున్న బేతాళ మోహన్ మోజెస్,పాస్కాలి దంపతుల కుమారుడు బాలస్వామి కోడలు సాయి శ్రీ అందరూ కలిసి తాటాకు ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 9వ తేదీ ఆదివారం రాత్రి అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో వారి ఇల్లంతా కాలిపోయింది. వారందరూ ప్రాణభీతితో కట్టుబట్టలతో బయటకు పరుగులు తీశారు. వెంటనే చుట్టుపక్కల ఉన్న జనం నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేయిస్తుండగా ఇల్లంతా కాలి మసి అయిపోయింది. కనీసం తినడానికి ఉండడానికి కూడా వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు వాపోయారు, వారి ఇబ్బందులను తెలుసుకున్న ఏలూరు ఆర్‌సిఎం మేత్రాసనంలోని సోషల్ సర్వీస్ సెంటర్(ఎస్ఎస్‌సి) డైరెక్టర్ రెవ.ఫాదర్ టి.ఇమ్మానుయేల్ మేత్రాసన పీఠాధిపతి మోస్ట్ రెవ.డాక్టర్ జయరావు పొలిమేర ఆశీస్సులతో వారి సిబ్బంది ఎన్.కృపానందం ఎస్.కాసుతో కలిసి హుటాహుటిన ఆ కుటుంబాన్ని చేరుకొని ఆదుకున్నారు.

వారికి వెంటనే నిత్యవసర సరుకులుగా 52 కేజీల బియ్యం,మంచి నూనె, కందిపప్పు, చింతపండు,వంట సామాన్లు ,అదేవి ధంగా కట్టుకోవడానికి కుటుంబంలో ఉన్న వారందరికీ దుస్తులు, టవల్స్, దుప్పట్లు అందజేశారు. వారికి ఏలూరు మేత్రాసన సోషల్ సర్వీస్ సెంటర్ ఎప్పుడు తోడుగా ఉంటుందని మాట ఇస్తూ అందరిని దీవించారు. ఈ కార్యక్రమంలో జక్కుల బెనర్జీ, ఈవో కె.తంబి, తాళ్లగూడెం గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## స్వర మాధురి కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చింతలపూడి, మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీ చింతల పూడి వికెఎం ఫంక్షన్ హాల్లో జరిగే స్వర మాధురి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొనాలని స్వర మాధురి గాయక బృందంఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ను ఆహ్వానించారు. వీరి వెంట జంగారెడ్డిగూడెం కు చెందిన ఉమా మహేశ్వరరావు, చింతలపూడికు చెందిన స్వర మాధురి మహిళా సభ్యులు శాసనసభ్యులని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు
- మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయకర్ సమీక్ష



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ వేకువ జామున ఆకస్మికంగా పర్యటించారు. ఉదయం 4.గం.లకు పురపాలక సంఘం కార్యాలయంలో పారుశుధ్య సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం హాజరు పట్టీని తనిఖీ చేసి, మొత్తం ఎంతమంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారు, మస్తరు ఎంతమంది వేశారు, ఎంతమంది గైర్హాజరు అయ్యారు వంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో కొంతమంది ఉద్యోగులు మస్తరుకు హాజరై, విధులకు హాజరుకాకపోవడాన్ని గుర్తించి, మున్సిపల్ కమిషనర్,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లను వివరణ కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం అంతా తిరిగి, కార్యాలయం వెనుక వైపున ఉన్న వాడకంలో లేని కొన్ని సామాగ్రిని గుర్తించి వాటిపై ఆరా తీసారు. పట్టణంలో గల ఎండుచేపల మార్కెట్‌ను సందర్శించి, అక్కడ వర్తకులు నిర్వహించే వ్యాపారాలను గమనించారు.ఈ సందర్భంగా, ఎండు చేపల మార్కెట్ లోని వ్యాపారులు తమ సమస్యలను ఎమ్మెల్యే నాయకర్ కు విన్నవించారు. మార్కెట్ పాటదారులు తమ వద్ద అధికంగా పన్ను వసులు చేస్తున్నారని, రాత్రిళ్ళు నిద్రపోవడానికి స్త్రీలకు మరుగుదొడ్లు సదుపాయం కూడా లేదని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం పచ్చి చేపల మార్కెట్, కూరగాయలు, కిరాణా మార్కెట్ మున్సిపల్ భవన సముదాయాలను సందర్శించి అక్కడ సమస్యలపై వ్యాపారస్థులతో చర్చించారు. కొంతమంది వ్యాపారులు మార్కెట్ పాట దారులు వారి వద్దనుండి పన్నులు అధికంగా వసూలు చేస్తున్నారని వెంటనే దాన్ని అరికట్టాలని కోరగా, వెంటనే మార్కెట్ పాటదారులతో ఈ విషయంపై చర్చించి, తగు చర్యలను తీసుకోవలసినదిగా కమిషనర్ ఎం.అంజయ్యను ఆదేశించారు.

అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సచివాలయం, శానిటేషన్, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో సిబ్బందితో మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది చిత్త శుద్ధితో విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి అవకాశం ఇవ్వకూడదని అన్నారు.ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్,ఆర్.ఐ. నానాజీ, మున్సిపల్ సానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కౌన్సిలర్ లు తోట అరుణ, భారతి సురేష్, కొప్పాడ కృష్ణవేణి, పాలూరి బాబ్జి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మత్స్య సహకార సంఘాల అధ్యక్షు లు మైల వసంత రావు,జనసేనపార్టీ నాయకులు వలవల నాని, పోలిశెట్టి సాంబ, గంటా కృష్ణ, గ్రంధి నాని, వట్టిప్రోలు సతీష్, నిప్పులేటి తారక రామారావు, జనసేన, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణ దంపతులు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి గోపాలకృష్ణారావు దంపతులు సోమవారం ఉదయం విచ్చేశారు.

వారికి తూర్పు వైపు గోపురం వద్ద ఆలయ అధికారులు,పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా వారు బంగారు వాటిన ప్రవేశించి స్వామివార్లను అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు. దేవాలయ డి.ఈ ఓ బాబురావు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో ఆలయ ఏఈఓ నటరాజ్, సూపరెంట్ హైగ్రీవా చార్యులు, సిబ్బంది, స్థానిక ఎస్సై సుధీర్, సిబ్బంది, వున్నారు.

# తన భర్తను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారంటూ ఆందోళన





**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం పెంటపాడు ప్రధాన కూడలిలో లో వెస్ట్ విప్పరు గ్రామానికి చెందిన చందనాల ఉమాదేవి కుటుంబ సభ్యులు నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. తన కూతురు, మనవళ్ళతో పెంటపాడు సెంటర్లో టెంటు వేసుకుని మహిళలు నిరాహార దీక్ష చేస్తున్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జనసేన నాయకుడు భోగిరెడ్డి శ్రీను మరొక ఇద్దరు కొద్ది రోజుల క్రితం తన భర్తను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని వారు ఆరోపించారు. తన భర్త మృతికి కారణమైన బోగిరెడ్డి శ్రీనివాస్, భోగిరెడ్డి రత్న మాణిక్యం, చందనాల నాగమణిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్య చేసి కూడా అధికారం ఉందని పోలీసులతో కలిసి ఆత్మహత్య గా చిత్రీకరిస్తున్నారని బాధిత మహిళ ఆరోపిస్తున్నారు. తెల్ల కాగితాలపై సంతకాలు పెట్టించుకుని ఆత్మహత్యగా ఫిర్యాదు రాసారని, పోస్టు మార్టం రిపోర్టును తారుమారు చేసేందుకు చూస్తున్నారని మృతుడి భార్య ఆరోపిస్తున్నారు.

**– మాజీ డిప్యూటీ సీఎం కొట్టు పరామర్శ –**మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నిరాహారదీక్ష చేస్తున్న వారిని పరామర్శించారు. వారితో మాట్లాడి భాదితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో హత్యలు, అరాచకాలు పెరిగి పోయాయని, అధికారం ఉందని పోలీసులను, అధికారులను మేనేజ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కి తెలియకుండా ఇదంతా జరుగుతుందా అని ప్రశ్నించారు. వెంటనే దోషులను శిక్షించాలని, భాదితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. న్యాయం జరిగే వరకూ బాధిత మహిళ నిరాహార దీక్ష కొనసాగిస్తానంటున్నారు.

# ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలి : జిల్లా ఎస్పి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాది దారులు హాజరయ్యారు. ప్రధానంగా పిల్లల అనాదరణ, భూ వివాదాలు, వివాహ సంబంధ సమస్యలు వంటి అంశాలపై సుమారు 42 ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు సీబీఐ, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వంటి అధికారుల పేరుతో మోసపూరిత ఫోన్ కాల్స్ చేసి, అకౌంట్‌కు సంబంధించి కేసులు ఉన్నట్లు చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అధికారి ఫోన్ ద్వారా కేసు నమోదు అయినట్లు చెప్పరు కనుక ప్రజలు అలాంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడితే తక్షణమే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని, పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు, తమ పరిసరాలలో కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందిన 42 ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియచేసి, వీటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ దాతృత్వం



**ఏలూరు,మేజర్ న్యూస్:** రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు యూనిట్ వారు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 15,300 రూపాయల విలువైన 60 కుర్చీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని,కళాశాలకు 60 కుర్చీలను బహుకరించిన సందర్భంగా రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు యూనిట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో ఆర్.సి.టి.ఏ. ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్,సెక్రటరీ ఎల్.వెంకటే శ్వరరావు,జిల్లా కార్యదర్శి ఎన్.సి.డేనియేల్, కార్యవర్గ సభ్యులు ఎం.రమా సత్యవతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రాంబాబు,వివిధ విభాగాల అధ్యాపకులు కే.అజయ్ కుమార్, వి.వెంకట్రావు,డాక్టర్ ఎం.విజయకుమార్,ఎస్ పరమేశ,టీవీఎస్ పద్మావతి,టి వెంకట దుర్గాప్రసాద్,డాక్టర్ పి ఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్మలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో హిందువులపై దాడికి నిరసన





**- ఏలూరు కలెక్టరేట్ వద్ద విహెచ్‌పి ఆధ్వర్యంలో ధర్నా**
**- తనికెళ్ళ సత్య రవికుమార్,**
**విహెచ్‌పి ఆంధ్రా,తెలంగాణ ప్రాంత కార్యదర్శి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాయచోటిలో మార్చ్ 4వ తేదీన వీరభద్ర స్వామి ఉత్సవాల సందర్భంగా అనుమతి తీసుకొని ర్యాలీ నిర్వహిస్తున్న హిందువులపై దాడి చేసిన వారికి పోలీసులు వత్తాసు పలుకుతూ అన్యాయంగా హిందువులపై లాఠీఛార్జ్ చేసి అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ (వి హెచ్ పి) ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ వద్ద సోమవారం పెద్ద ఎత్తున హిందువులు నిరసన ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హిందూ సంఘాల ప్రతినిధులు, వి హెచ్ పి సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఏలూరు కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రాయచోటి ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి రాయచోటిలో దాడికి పాల్పడ్డ వారిపైన చర్యలు తీసుకోవాలని,రాయచోటి ఘటనపై సమగ్రంగా విచారణ చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి ఆంధ్రా, తెలంగాణ ప్రాంత కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ మాట్లాడుతూ హిందువు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి, క్రమశిక్షణ కలిగిన దేశభక్తి సంస్థలైన ఆర్ఎస్ఎస్,వి హెచ్ పి పేర్లను కేసులో నమోదు చేసిన రాయచోటి ఎస్సై నరసింహారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని రవికుమార్ డిమాండ్ చేశారు.మహిళలు, వృద్ధులపై పోలీసులు అన్యాయంగా లాఠీఛార్జ్ చేశారని వీటన్నిటిని సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిష్టికి వెళ్లే విధంగా అన్ని జిల్లా కలెక్టర్లను కలిసి వి హెచ్ పి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ మేడిశెట్టి పాములు,వి హెచ్ పి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్, కార్యదర్శి గడ్డం నాగరాజు, గ్రంధి ప్రభాకర్ రావు, బిజెపి నాయకులు కట్నేని కృష్ణ ప్రసాద్, చౌటుపల్లి విక్రమ్ కిషోర్, గుమ్మడి చైతన్య, పలు హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించాలి

**- ఐటీడీఏ అధికారులపై చర్యలు తీసుకోవాలి**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మను ఉద్యోగం నుండి తొలగించాచి ఆమెకు సహకరిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ఆదివాసి జేఏసీ ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య ఆదివాసి సంక్షేమ పరిషత్తు డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావులు అధికారులను, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరారు. ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ,ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి సేన, ఆదివాసి కొండ రెడ్ల సంఘం, ఆదివాసి నిరుద్యోగుల సంఘం, ఆదివాసి యువజన సంఘం నాయకులు కేఆర్ పురం ఐటీడీఏ వద్ద ఆందోళన చేశారు. మండలంలోని కోట రామ చంద్రపురం ఐటిడిఏ వద్ద సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఐటిడిఏ లో ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న అవినీతి అధికారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ పత్రాలతో ప్రభుత్వాన్ని మోసగించి ఉద్యోగం పొంది గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులుపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలనీ, ఉద్యోగం నుంచి తొలగించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి పొందిన జీతభత్యాల సొమ్మును రికవరీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, బుట్టాయిగూడెం మండలాధ్యక్షుడు రవ్వ బసవరాజు, ప్రధాన కార్యదర్శి పోడియం కొవ్వాడయ్య, ఆదివాసి సేన జిల్లా కార్యదర్శి పంజా ప్రసాద్, ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు నడపాల సోమరాజు, పట్ల రమేష్ కుమార్ రెడ్డి ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటం లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సున్నం రవికుమార్, ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సోదెం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సరియం కనపరాజు ఆదివాసి సర్పంచులు బన్నె బుచ్చిరాజు, జోడే సత్య దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# గడ్డి ముక్కలు చేసే యంత్రంలో పడి వ్యక్తి మృతి







**పెదవేగి,మేజర్‌న్యూస్:** గడ్డి కోసే యంత్రంలో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ప్రమాదవశాత్తు యంత్రంలో పడిన ఆ వ్యక్తి శరీరం అతి చిన్న చిన్న ముక్కలుగా మారి, శరీరం ఆనవాళ్ళే లేకుండా పోయింది. రోజుకూలితో పొట్ట నింపుకునే ఆకుటుంబానికి తీరని వ్యధను మిగిల్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగి మండలం నడిపల్లి సమీపంలోని ప్రసాద్ సీడ్స్(మె క్కజొన్న ఫ్యాక్టరీ)లో సోమవారం రాత్రి ఈ విషాదకర సంఘటన జరిగింది. బాపిరాజుగూడెం ఫ్యాక్టరీకి సమీపంలోని బాపిరాజుగూడెం గ్రామానికి చెందిన సింగపాము రవీంద్ర మొక్కజొన్న ఫ్యాక్టరీలో కూలిపనికి వెళ్తున్నాడు. అతని భార్య విజేత ధర్మాజీగూడెంలో ఉన్న దీనికి సంబంధించిన ప్యాక్టరీలోకి పనికి వెళ్తుంది. ఆ ఇద్దరు కూలిపని చేస్తూ 7,9 ఏళ్ళ వయస్సు ఉన్న ఇద్దరు ఆడపిల్లలను పోషించుకుంటున్నారు. కాగా సోమవారం సాయంత్రం భార్య విజేత దర్భాజీగూడెం ప్యాక్టరీకి వెళ్ళగా, రవీంద్ర నడిపల్లి సమీపంలోని ఫ్యాక్టరీకి పనికి వెళ్ళారు. అక్కడు పశువులకు సంబందించిన మేత(సైలేజ్)ను తయారు చేసే యంత్రం దగ్గర రవీంద్ర పనిచేస్తున్నాడు. యంత్రం దగ్గర పనిచేస్తున్న రవీంద్ర రాత్రి 7గంటల సమయంలో ప్రమాదవశాత్తు అదే యంత్రంలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో మొక్కజొన్న చొప్ప(దుట్లు)తోపాటు రవీంద్ర (35) శరీరం సేకరించడానికికూడా వీల్లేని విధంగా చిన్న చిన్న ముక్కలుగా అయ్యింది.

సమాచారం అందుకున్న పెదవేగి ఎస్ఐ కె.రామకృ ష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. దీనిపై కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. భర్త మృతి సమాచారం తెలుసుకున్న భార్య విజేత ప్రమాద స్థలానికి చేరుకుని, కనిపించని తన భర్త రవీంద్ర పనిచేసిన ప్రదేశంలో పడి రోదిస్తూ సొమ్మసిల్లి పడిపోయింది.

### జనసేన ఆవిర్భావ దినోత్సవానికి తరలి రావాలి : మండల అధ్యక్షులు రాము



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : పిఠాపురంలో ఈనెల 14వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్య ంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవం ప్లీనరీ సమావేశానికి మండలం నుంచి జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు వేలాదిగా తరలిరావాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము పిలుపునిచ్చారు. 14వ తేదీన జీలుగుమిల్లి మండలం నుంచి బస్సులు,కారులలో పిఠాపురం ప్లీనరీ సమావేశానికి బయలుదేరనున్నట్లు తెలిపారు. మండలం నుంచి జనసైనికులు అంతా అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త ఆనందంతో పండగ చేసుకుందాం అంటూ పిలుపునిచ్చారు.

## పోక్సో కేసులో ఇద్దరి ముద్దాయిల అరెస్టు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన అత్యాచారం, పోక్సో కేసులో ముద్దాయిలను అరెస్టు చేసిన ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్. కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 7వ తేదీ ఉదయం 6 గంటలకు బాత్రూమ్‌లో ఒక పసికందు మృతదేహం లభ్యమైంది. దీనిపై ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపినప్పుడు, మృత శిశువు కైకలూరు మండలానికి చెందిన ఓ మైనర్ బాలికకు జన్మించినట్లు గుర్తించారు.ఆ బాలికను విచారించగా, రాచపట్నం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, ఏలూరు ప్రాంతానికి చెందిన మరొక వ్యక్తి తనను ఎన్నోసార్లు బలవంతంగా లైంగికంగా వేధించారని, దాని ఫలితంగా తాను గర్భం దాల్చినట్లు వెల్లడించింది.ఈ విషయాన్ని దర్యాప్తులో నిర్ధారించుకున్న పోలీసులు, బాలిక ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఆర్ శ్రీను కేసు నమోదు చేశారు.దీనిలో భాగంగా, 10వ తేదీ సోమవారం ముద్దాయిలను ఏలూరు డీఎస్పీ కైకలూరులో అరెస్ట్ చేసిఅనంతరం వారిని రిమాండ్ నిమిత్తం కైకలూరు కోర్ట్ నందు హాజరు పరచనున్నారు. అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కొనాల గణేష్, రాచపట్నం గ్రామం కైకలూరు మండలం, ప్రత్తిపాటి వీనిత్,కొప్పాక గ్రామం, పెదవేగి మండలం అని డి.ఎస్.పి వెల్లడించారు.

## అంగన్వాడీల నిర్బంధంపై నిరసన




**నర్సాపురం,మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని, విజయవాడ ధర్నాకి వెళ్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం పోలీసులతో నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను హరించటమే అనిసిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అన్నారు. సోమవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో విజయవాడ వెళ్లే రైలుకు వెళ్తున్న అంగన్వాడీలను రైల్వే స్టేషన్లో పోలీసులు నిర్బంధించారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నోటికి నల్ల గుడ్డ కట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మా కోరికల న్యాయమైనవి మా కోరికను తక్షణం పరిష్కరించాలి. మాపై ప్రభుత్వం పోలీసులతో రెడ్ బుక్ విధానం ప్రయోగం చేయటం సిగ్గుచేటు అని నినాదాలు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగనవాడి న్యాయమైన సమస్యలను గత సమ్మె కాలంలో మినిట్స్ రూపంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని,సంబంధితఅధికారులను ప్రభుత్వాన్ని అనేక రూపాలుగా కలిసి చెప్పిన గాని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా సోమవారం విజయవాడలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.రాష్ట్రంలోఉద్యోగులు, కార్మికులు, ప్రజలు వారి న్యాయమైన సమస్యలపై ప్రభుత్వంనీ ప్రశ్నించిన కూడా పోలీసులతో రెడ్ బుక్ విధానం అమలు చేస్తున్నారా అనే సందేహం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కే, భోగేశ్వరి వి ,వెంకటలక్ష్మి ఎస్ ,రామ సీత బి ,సంగీత పి ,రాణి పి ,సుభాషిని ఎస్,ఏ,ఎం తయారు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దృష్టికి కొల్లేరు సమస్య

**– లోక్ సభ స్పీకర్‌కు నివేదిక సమర్పించిన ఎంపీ పుట్టా మహేష్**

**దిల్లీ/ఏలూరు,సూర్య బ్యూరో :** కొల్లేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సోమవారం జరిగిన పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించారు. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి ఆధారపడి ఉందని, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉందని, దాదాపు 4 నుండి 5 లక్షల మంది ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ఆక్వాకల్చర్‌పై ఆధారపడి ఉన్నారని, తరచుగా ఈ ప్రాంతంలో తలెత్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు మునిగిపోయి, ప్రజల ఆర్థికంగా నష్టాలు చవిచూశారని స్పీకర్‌కు ఎంపీ వివరించారు. 1975లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేపల తొట్టెల ఏర్పాటు ద్వారా 144 మత్స్యకారుల సొసైటీల స్థాపనకు అనుమతి ఇచ్చి, స్థానిక ప్రజలను ఆక్వాకల్చర్ వైపు మళ్లేలా చేసి జీవనోపాధి అభివృద్ధికి కేంద్రంగా కొల్లేరును నిలబెట్టిందని ఎంపీ నివేదికలో స్పష్టం చేశారు. 1999 సంవత్సరంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని సుమారు 77వేల ఎకరాలను వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిందని ఎంపీ



స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి జీవనోపాధిని కాపాడేందుకు అభయారణ్యం నుండి సుమారు 22వేల ఎకరాలను మినహాయించడాన్ని ఆమోదించిందని, 2019 భీమవరం ఎన్నికల ప్రచారంలో స్థానిక ప్రజలు ఈ క్లిష్ట సమస్యను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలమైన హామీ ఇచ్చారని ఎంపీ గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత రైతులు,ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో స్పీకర్ కు విన్నవించారు.

# పిఎం ఇంటర్న్ షిప్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** యువత ఉద్యోగ అవకాశాలు పొందేందుకు పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారి డాక్టర్ ఆకన లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం పి.ఎం ఇంటర్న్ షిప్‌ను ప్రవేశపెట్టడం జరిగింద న్నారు. దీనిలో భాగంగా యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం జరుగుతుం దన్నారు. టాప్–500 కంపెనీల్లో ఈ పథకం ద్వారా యువతకు అవకాశాలు కలగనున్నాయన్నారు. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని,ఈనెల 12వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గడువుగా వుందన్నారు.ఈ ప్రోగ్రాంకు ఎంపికైన వారికి నెలకు రూ.5 వేలు చొప్పున ఏడాదికి రూ.60 వేల ఉపకార వేతనం లభిస్తుందని, అంతేకాకుండా ఏదైనా కంపెనీలో చేరే ముందు అందజేసే రూ.6 వేలు (వన్ టైం గ్రాంట్) కూడా యువతకు అందుతుందన్నారు. పీఎం ఇంటర్న్ షిప్ లో చేరే వారికి వ్యక్తిగత బీమా కూడా ఉంటుందని, పి.ఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారని, దీనికి కావాల్సిన ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే



భరిస్తుందని స్పష్టం చేశారు. ఈపథకానికిదరఖాస్తు చేసుకునేందుకు https://pminternship.mca.gov.in అనే వెబ్ సైట్ నందు లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వాలన్నారు. ఈ స్కీంలో భాగస్వామ్యమయ్యే కంపెనీలు ఏడాది పాటు పీఎం ఇంటర్న్ షిప్ అందిస్తాయని, గడువు సగం కాలం క్లాసులో, మిగతా సగం వాస్తవ ఉద్యోగ వాతావరణంలో అభ్యర్థులు గడపాల్సి ఉంటుందని తెలిపారు. 21–24 మధ్య వయస్సున్న యువత అర్హులన్నారు. ఎస్ ఎస్ సి పాసైన అభ్యర్థులతో పాటు ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, పాలిటెక్నిక్, బి.ఎ, బీకాం, కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు ఉండాలన్నారు. https://pminternship.mca.gov. in అనే వెబ్ సైట్ నందు లాగిన్ అయి రిజిస్టర్ లింక్ పై క్లిక్ చేయాలని, రిజిస్ట్రేషన్ వివరాలు పూరించిన అనంతరం సబ్మిట్‌పై క్లిక్ చేయాలన్నారు. ప్రాధాన్యతల ఆధారంగా మూడు ఇంటర్న్ షిప్ లకు ఆప్షన్స్ ఇస్తూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదవతరగతి మార్కు లిస్టు, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్ లేదా పాలిటెక్నిక్ ధృవపత్రం, డిగ్రీ, ఇంజనీరింగ్ ధృవపత్రాలను అప్లోడ్ చేయవలసి ఉంటుందని ఆ ప్రకటనలో జిల్లా కార్మిక శాఖ అధికారి డాక్టర్ ఆకన లక్ష్మి తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం





**– తక్షణ సాయంగా రూ. 20 వేల సహాయం : మంత్రి పార్థసారధి**

**నూజివీడు/ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** ప్రమాద వశాత్తు అగ్నిప్రమాదానికి గురై నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని అన్ని విదాలా ఆదుకుంటామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి భరోసా ఇచ్చారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన జలసూత్రం శివ నాగమణి కుటుంబం నివశిస్తున్న పూరిల్లు ప్రమాద వశాత్తు ఎలక్ట్రికల్ షాక్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన శివనాగమణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొంటానని మంత్రి భరోసా ఇచ్చారు. శివనాగమని కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని ప్రభుత్వం తరపున రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు త్వరలో అందిస్తామని తెలిపారు. శివనాగమణి కుటుంబానికి ఎంతో ఆర్థిక నష్టం జరిగిందని ఆ ఇబ్బందులను తొలగించే ప్రయత్నం ప్రభుత్వం తరపున ప్రయత్నిస్తామన్నారు. త్వరలో పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా తక్షణ సాయంగా రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు ప్రభుత్వం తరపున మరో రూ. 5 వేలును బాధితులకు మంత్రి అందజేశారు. శివనాగమణి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి త్వరలో ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చి పేరు పేరున అందరిని రాష్ట్ర మంత్రి మంత్రి కొలుసు పార్థసారధి పలకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రి వర్యులు స్వయంగా తమ దగ్గరకు వచ్చి పేరు పేరున పలకరించడంతో తమకు అండగా నిలుస్తామని మంత్రి భరోసా ఇచ్చినందుకు బాధిత కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలను తెలిపారు. మంత్రి వెంట స్థానికప్రజా ప్రతినిధులు,నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఎస్‌ఎస్‌సి పరీక్షలకు సమగ్ర ప్రణాళిక

**– ఉమ్మడి జిల్లా విద్యా అధికారులతో జెడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ సమీక్ష**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ సోమవారం జిల్లాపరిషత్ కార్యాలయంలో ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జరగబోయే ఎస్‌ఎస్‌సి బోర్డు పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంసిద్ధతను సమీక్షించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థుల బలహీనతలు గుర్తించి వారికి ప్రత్యేకంగా మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. తరగతి గదుల్లో మిగిలిపోయిన సిలబస్‌ను పూర్తిచేసే దిశగా అదనపు తరగతులు, రిమెడియల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రాక్టీస్ టెస్టులు, మాక్ పరీక్షలు నిర్వహించి పరీక్ష భయాన్ని పోగొట్టేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులతో సమన్వయం పాటించి విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరిచేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఛైర్‌పర్సన్ విద్యార్థుల ప్రయాణ సౌకర్యాలు,పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులపై ప్రత్యేకదృష్టి సారించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు.

# రామాలయ పున ప్రతిష్టలో పాల్గొన్న 'దేశం' నేత నాయుడు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మండలంలోని దర్భరేవు గ్రామంలో జరిగిన రామాలయ పునప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు.

# జాబ్ మేళా సంతృప్తినిచ్చింది

**– జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెంలోని లోటస్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా సంతృప్తినిచ్చిందని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో సుమారు 6వేల నిరుద్యోగ యువతీ యువకులు రిజిస్టర్ చేయించుకోగా వారిలో 1150 మందికి తొలి విడత జాబ్ నియామక పత్రాలు అందించడం జరిగిందన్నారు. మిగిలిన వారికి కూడా రెండవ దశలో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. నిన్నటి జాబ్ మేళాలో వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనంతో పాటు రవాణా సౌకర్యం కూడా కల్పించి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడడంలో లోటస్ యాజమాన్యం సహకరించిందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారిలో గరిష్టంగా 45 వేల నుంచి 13వేలు కనిష్ట జీతాలు ఇస్తున్నారన్నారు. ఈ జాబ్ మేళాకు జిల్లా నలుమూల నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా యువత భారీగా తరలివచ్చారన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు ఇటు జనసేన నాయకులతో పాటు, జనసేన ఐటీ వింగ్ నిర్వాహకులు, పోలీసులు రెవెన్యూ సిబ్బంది, విద్యార్థి విభాగం నాయకులు సహకరించాలని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి,పుల్లా బాబి,అడపా ప్రసాద్, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీలపాల దినేష్, అడబాల రామారావు, రవ్వాడ దుర్గారావు, బయనపాలేపు ముఖేష్, యాంత్రాపాటి రాజు, చాపల రమేష్, అడ్డగర్ర సూరి పాల్గొన్నారు.